

ఆదిలాబాద్ పట్టణ పరిసర ప్రాంతాలను కప్పేసిన దట్టమైన పొగమంచు



చలిమంట కాచుకుంటూ వెచ్చదనం పొందుతున్న ప్రజలు

గజ గజ

సోనాలలో అత్యల్పంగా 7.7 ఉష్ణోగ్రతలు నమోదు

ఆదిలాబాద్, నవంబర్ 17 (ఆంధ్రజ్యోతి) : తీవ్రమైన చలితో జనం వణికి పోతున్నారు. కొద్ది రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలు వేగంగా పడిపోతున్నాయి. దీంతో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోతున్నాయి. సోమవారం ఆదిలాబాద్ జిల్లా సగటు గరిష్ట ఉష్ణోగ్రతలు 28.3 కాగా కనిష్టంగా 8.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యల్పంగా సోనాల మండలంలో 7.7, సాత్నాలలో 8.5, భీంపూర్ అర్లి(టి)లో 8.6,ఆదిలాబాద్ రూరల్ పిప్పల్‌ధరిలో 8.8, ఆదిలాబాద్ అర్బన్‌లో 8.9, బజార్‌హత్నూర్‌లో 9.1 కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 14 డిగ్రీలలోపే కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం వేళల్లో వ్యవసాయ పనులతో పనులు ఆలస్యంగా ప్రారంభమవుతున్నాయి.

ఏజెన్సీ ప్రాంతంలో నిర్లక్ష్యమెందుకు?

అధ్వానంగా రహదారులు • పట్టించుకోని అధికారులు 7

భక్తి శ్రద్ధలతో శబరిమాత పాదపూజ



పాదపూజ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

బోథ్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): బోథ్ మండలంలోని కౌట(బి) గ్రామంలో శబరిమాత ఆశ్రమంలో సోమవారం శబరిమాత పాదపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా అభివృద్ధి తీసుకున్న భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజారి ఎడమల ధర్మారెడ్డి పూజా కార్యక్రమాలను నిర్వహించగా మండలంలోని పలు గ్రామాల భక్తులతో పాటు నేరడిగొండ, తేజాపూర్, పొచ్చెర, కనుగుట్ట బోథ్ గ్రామాల ఉంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

పత్తి రైతు గోస





వ్యాపారులు ఏర్పాటు చేసిన నిరవధిక సమ్మె పోస్టర్

నిర్మానుష్యంగా కనిపిస్తున్న ప్రైవేట్ జిన్నింగ్ మిల్స్

- జిన్నింగ్ వ్యాపారుల నిరవధిక సమ్మెతో నిలిచి పోయిన కొనుగోళ్లు
- ఎల్ 1, ఎల్ 2 నిబంధన ఎత్తివేయాలని డిమాండ్
- సీసీఐ కఠినమైన నిబంధనలతో తీవ్రంగా నష్టపోతున్న రైతులు
- నేడు రైతులతో సమావేశం కానున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- గందరగోళంగా మారిన పత్తి కొనుగోళ్లతో రైతుల ఆందోళన

ఆదిలాబాద్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : పత్తి పంట చేతికొచ్చిన అమ్ముకునే అవకాశం లేక రైతులు గోసపడుతున్నారు. ఈ యేడు అధిక వర్షాలతో పత్తి దిగుబడులపై తీవ్ర ప్రభావం పడింది. ఉన్న కాస్త పంటనైనా అమ్ముకోలేక పత్తి రైతులు అవస్థలు పడుతున్నారు.కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ)కఠినమైన నిబంధనలు విధించడంతో మద్ధతు ధర దక్కడం లేదు. ఈ సారి క్వింటాల్ పత్తి మద్ధతు ధర రూ.8110గా ప్రభుత్వం నిర్ణయించింది. కాని కొందరికి మాత్రమే మద్ధతు ధర దక్కుతున్నట్లు తెలుస్తుంది. కపాస్ కిసాన్‌యాప్‌తో పలు రకాల ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కలిసి రాని కాలం, వాతావరణ పరిస్థితులతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. జిల్లాలో అక్టోబర్ 27 నుంచి సీసీఐ పత్తిని కొనుగోలు చేస్తుంది. ఈ యేడు 1,36,752 మంది రైతులు 4,25,932.15 ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారు. ఎకరాన 8 క్వింటాళ్ల పత్తి దిగుబడులు వస్తాయని అంచనా వేశారు. ఈ లెక్కన మొత్తం 33లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడులు మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటి వరకు సీసీఐ 56700ల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయగా ప్రైవేట్ వ్యాపారులు 26900ల క్వింటాళ్లను కొనుగోలు చేసినట్లు అధికారుల లెక్కల ప్రకారం తెలుస్తుంది. అయితే సీసీఐ విధించిన కఠిన నిబంధనలతో జిన్నింగ్ వ్యాపారులు ఆందోళనకు దిగుతున్నారు. మొదట నవంబర్ 5 నుంచి నిరవధిక సమ్మెను చేపట్టేందుకు వ్యాపారులు సిద్ధమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ చొరవతో కొంత వెనక్కి తగ్గారు.మళ్లీ సోమవారం నుంచి పూర్తి స్థాయిలో నిరవధిక సమ్మెను చేపట్టడంతో ప్రైవేట్, సీసీఐ పత్తి కొనుగోళ్లు నిలిచి పోయాయి.సీసీఐ కఠిన నిబంధనలను ఎత్తి వేయాలంటూ రైతు సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సీసీఐ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు. పంటను అమ్ముకోలేక దిగుబడులను ఇంట్లో నిల్వ చేసుకునే పరిస్థితి లేక అన్నదాతలు మరింత ఆందోళనకు గురవుతున్నారు.

వ్యాపారుల మొండి వైఖరి..

సీసీఐ,ప్రైవేట్ వ్యాపారుల మొండి వైఖరితో పత్తిరైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దిగుబడులు

(తరువాయి 6వ పేజీలో....)



నూతన కార్యవర్గాన్ని సత్కరిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

అయ్యప్ప ఆలయ నూతన కార్యవర్గానికి సత్కారం

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : బెల్లూరి అయ్యప్ప ఆలయ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎమ్మెల్యే పాయల్ శంకర్ సత్కరించారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో చందా గణేష్ ప్యానెల్ విజయం సాధించడంతో నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో అయ్యప్ప సేవా సంఘం ముందు వరుసలో నిలుస్తుందని అన్నారు. సంఘానికి తనవంతు చేయూతని కూడా అందిస్తానని తెలిపారు.

బాల్య వివాహాల నియంత్రణ ప్రతీఒక్కరి బాధ్యత



చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్‌వైజర్ అంజయ్య

ఆదిలాబాద్ రూరల్, నవంబరు 17 (ఆంధ్ర జ్యోతి) : బాల్య వివాహాల నియంత్రణ ప్రతీ ఒక్కరి బాధ్యత చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్‌వైజర్ అంజయ్య అన్నారు. సోమవారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని యాపల్‌గూడ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో, బంగారిగూడ కేజీబీవీలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ, దివ్యాంగుల - వయోవృద్ధుల సంక్షే మ శాఖ, బేటీ బచావో.. బేటీ పడావో ప్రొగ్రాంలో భాగంగా బాల్య వివాహ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలను నియంత్రించడానికి ప్రతీఒక్కరు బాధ్యతగా మెలగాలన్నారు. బాల్య వివాహం చట్టం, బాల్య వివాహం వల్ల కలిగే నష్టాలను వివరించారు. టోల్ ఫ్రీ నంబర్ల గురించి తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఆపదలో ఉన్న పిల్లలు, బడి మానేసిన పిల్లలు, వివక్షకు, వేధింపులకు గురవుతున్న బాలలు, అక్రమ రవాణా, బడిలో కఠిన శిక్షలు, ఇలా ఏ రకమైన సమస్య ఉన్న 1098 చైల్డ్ హెల్ప్ లైన్‌ను సంప్రదించాలన్నారు.

కదం తొక్కిన కోలాం గిరిజనులు

- ఐటీడీఏ వరకు ర్యాలీ
- అటవీ శాఖ అధికారులను గ్రామాలకు రానివ్వమంటూ హెచ్చరిక



ఐటీడీఏకు ర్యాలీగా వస్తున్న కోలాం గిరిజనులు

ఉట్నూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): దేశానికి స్వాతంత్రం రాకముందు నుంచే ఆదివాసీ బిడ్డలం అడవులలో నివాసముంటూ జీవనం కొనసాగిస్తున్నామని, ప్రభుత్వాలు చట్టాలను వారికి అనుకూలంగా మర్చుకుని ఇప్పుడు తమల్ని ఇళ్లు నిర్మించుకోకుండా అటవి ప్రాంతాల నుంచి వెళ్లగొట్టేందుకు కుట్రలు పన్నుతున్నాయని, అటవి శాఖ అధికారులు వెళ్లగొడితే తాము వెళ్లి పోయేందుకు సిద్ధంగా లేమని కోలాం గిరిజనులు కదం తొక్కారు. ఉమ్మడి జిల్లాలోని కోలాం గిరిజనుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను అడ్డుకుంటున్న అటవి శాఖ వైఖరి నిరసిస్తూ ఆదిమ గిరిజన కోలాం సేవ సంఘంరాష్ట్ర అధ్యక్షుడు కొడప సోనేరావు ఆధ్వర్యంలో కోలాం గిరిజనులు సోమవారం ఐటీడీఏ వరకు ర్యాలీ ద్వారా పాదయాత్ర చేపట్టి ఐటీడీఏ కార్యాలయం ముందుభారీ ధర్నా నిర్వహించారు. అంతకు ముందు మండలంలోని దొంగచింత గిరిజన గ్రామంలో కొమురంభీం, కుమ్రసూరు విగ్రహాలకు నివాళులు అర్పించిన కోలాం గిరిజనులు చెక్‌పోస్టు కొత్తగూడెం నుంచి ఆదివాసీ సాంప్రదాయ వాయిద్యాలతో మహిళలు పురుషులు పెద్ద ఎత్తున ర్యాలీ ద్వారా ఐటీడీఏ వరకు చేరుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కొడప సోనేరావు మాట్లాడుతూ ఆదివాసీ కోలాం కులస్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కవ్వాల్ టైగర్‌జోన్ పేరుతో కోలాం గిరిజనుల గ్రామాలను ఖాళీ చేయించడానికి కుట్రలు జరుగుతున్నాయి అన్నారు. ఉమ్మడి జిల్లాలో 41 గ్రామాలను కోర్ ప్రాంతంగా ప్రకటించిన అడవి శాఖ అధికారులు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడానికి అడ్డంకులు చెప్పడం గమనార్హం అన్నారు. ధర్నాకు చేరుకున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్ కోలాం గిరిజనులు ఐటీడీఏ ముందు ధర్నా చేస్తున్నారన్న విషయం తెలుసుకు న్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్‌తో కలిసి ధర్నా వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవి ప్రాంతాలలో నివాసముంటున్న ఆదివాసులకు ఇబ్బందులకు గురి చేయడం, అభివృద్ధిని అడ్డుకుంటే పరిణామాలు వేరేవిగా ఉంటాయని గతంలోనే అధికారులకు హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తనతో పాటు ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకు రావాలన్నారు. పీవీటీజీల ఇళ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.3.75 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.1.75లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే ఉండి ఆదివాసుల సమస్యల పై అధికారులతో గొడవ పడుతున్నానని పేర్కొన్నారు. ఆదివాసుల ఓపిక నశిస్తే వారిని ఆపేతరం ఎవరికి కాదన్నారు. అంతకు ముందు భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్‌రాథోడ్ సైతం ధర్నా వద్దకు చేరుకుని కోలాం గిరిజనులకు మద్ధతు పలికారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్, తుడుం దెబ్బ ఆదివాసీ మహిళ సంఘం నాయకులు షెడ్మకి రామారావు, పుర్కాబాపురావు, పెందూరు పుష్పరాణి పాల్గొన్నారు.



సభలో పాల్గొన్న స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు

దళిత ఆత్మగౌరవ సభకు తరలివెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు

బోథ్; నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): బోథ్ మండలం నుంచి పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం ఢిల్లీలో జరిగిన దళితుల ఆత్మగౌరవ సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన సభలో పాల్గొనడం జరిగింది. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కూడాల స్వామి మాట్లాడుతూ సభను విజయవంతం చేసేందుకు ఆదిలాబాద్ జిల్లా నుంచి భారీ సంఖ్యలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, నాయకులు తరలిరావడం జరిగిందన్నారు. సభ విజయవంతంగా పూర్తయిందని పేర్కొన్నారు.

జాతీయస్థాయికి అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక



జింఖానా గ్రౌండ్‌లో మెడల్స్, ప్రతిభా పత్రాలతో క్రీడాకారులు

బజార్ హత్నూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఇటీవల రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని జాతర్ల క్రీడా పాఠశాల క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ రెడ్డి, జిల్లా క్రీడాధికారి పార్థసారథిలతో పాటు ఉపాధ్యాయులు సోమ వారం ఇరువురికి సన్మానించారు. కాగా ఈ నెల 14, 15న హైదరాబాదులోని జింఖానా గ్రౌండ్ లో జరిగిన 69వ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీలకు జాతర్ల క్రీడా పాఠశాల నుండి 12 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో ఇంద్ర భాన్, కొట్నాక్ జాజేష్ అనే విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. తమ ప్రతిభతో ఏకంగా గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకున్నారన్నారు. దీంతో మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో త్వరలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయిల్లో ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయిలో తమ పాఠశాల క్రీడాకారులు పాల్గొంటున్నందుకు గర్వంగా ఉందని వారు తెలిపారు. వారితో కోచ్ సాహిల్, కార్తి, హతీరాం, ఉపాధ్యాయులు భూమన్న, అరవింద్, సంతోష్, కృష్ణారావు ఉన్నారు.

టీబీ వ్యాధి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలి

డీటీసీవో డాక్టర్ సుమలత

నార్నూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ఎవరికైనా టీబీ వ్యాధి లక్షణాలు కనిపిస్తే దగ్గరలో ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి పరీక్షలు చేయించుకోవాలని డీటీసీవో వైద్యురాలు సుమలత అన్నారు. సోమవారం తాడిహత్నూర గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. గ్రామ ప్రజల్లో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించి టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాంబాబు, హెచ్‌ఈఓ తులసి దాస్, హెల్త్ సూపర్‌వైజర్ చౌహాన్ చరణ్ దాస్, టీబీ కోఆర్డినేటర్ సుదర్శన్, ఎస్‌టీఎస్ లక్ష్మణ్, ఏఎన్‌ఎం సింధు, కైలాష్, జవహర్, ఈశ్వర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎకరానికి 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేయాలి



సీసీఐ ద్వారా ఎకరానికి 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయాలని ముక్రా(కె) గ్రామ రైతులు పంట పొలం నుంచి సెల్ఫీ వీడియోలను చరవాణి ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం రేవంత్ రెడ్డికి చెర వేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ప్రతి ఏటా 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేసేవారని ఈ ఏడాది మాత్రం ఎకరానికి 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్నారు. దీంతో రైతులు మిగిలిన పత్తిని ప్రైవేటులో అమ్ముకోవాల్సిన పరిస్థితి ఎదురైందన్నారు. ప్రైవేటులో పత్తిని అమ్మితే రూ.1300 నష్టపోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. • (ఇచ్చోడ, ఆంధ్రజ్యోతి)

ఉన్నత లక్ష్యాలతో ముందడుగు వేయాలి



ఎస్పీపై పూలు చల్లుతూ స్వాగతం పలుకుతున్న విద్యార్థినులు

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): బాలికలు గొప్ప లక్ష్యాలను ఏర్పరచుకొని కష్టపడి చదవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. సోమవారం స్థానిక బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలీసు అక్క కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని విద్యార్థినులకు పలు సూచనలు చేశారు. అంతకు ముందు బాలికలు ఎస్పీకి ఘన స్వాగతం పాలికారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వారం రోజులుగా జిల్లాలో 53 పోలీసు అక్క కార్యక్రమాలు జరిగాయని ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం సత్వర చర్యలతో వారం రోజుల్లో 8 ఈ పెట్టి కేసులు, నాలుగు కౌన్సెలింగ్ నిర్వహించి బాలికలకు రక్షణగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. డయల్ 100 ద్వారా లేదా 87126 59953 అనే నెంబర్ ద్వారా సహాయాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఐఈఓ జాదవ్ గణేష్, డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ కె.నాగరాజు, కళాశాల ప్రిన్సిపాల్ సూరత్ సింగ్, షీ టీం బృందం, పోలీసు అక్క, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఐటీడీఏ ముందు టీజీఎస్ ఆధ్వర్యంలో ప్లకార్డుల ప్రదర్శన



ఐటీడీఏ వద్ద ప్లకార్డులు ప్రదర్శించిన తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకులు

ఉట్నూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్, ఐటీడీఏలో ముందు ధర్నా కార్యక్రమాల పిలుపులో భాగంగా సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం ముందు నిరుద్యోగులు ప్లకార్డులు ప్రదర్శించారు. సంగం జిల్లా ఉపాధ్యక్షుడు మడావినాగోరావు ఆధ్వర్యంలో ఐటీడీఏ పరిధిలో ఉన్న బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను రెగ్యూలర్ ప్రాతిపదికన గిరిజన అభ్యర్థులతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను కొన్నేళ్లుగా కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేస్తున్నారని, వాటి కాల పరిమితి ఒక సంవత్సరం మాత్రమే కాని రెన్యూవల్ పేరుతో వాటిని యథావిధిగా ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు. ఫలితంగా ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీ యువత ఉద్యోగ నోటిఫికేషన్‌ల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. గిరిజన సంక్షేమ వాఖ పరిధిలో దాదాపు 3431 వివిధ ఉద్యోగాలు కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన కొనసాగిస్తున్నారన్నారు.

పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి



ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న అధికారులు

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్‌లు శ్యామల దేవి, రాజేశ్వర్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి ఫిర్యాదుల విభాగంలో వారు పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను వినతుల రూపంలో అధికారులకు అందించగా... వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృత సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్‌లు మాట్లాడుతూ.... ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీపై వెంటనే స్పందించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, ఉపాధి, భూ భారతి సహా వివిధ విభాగాలకు చెందిన మొత్తం 82 దరఖాస్తులు అందాయని, వాటిని శాఖల వారీగా త్వరితగతిన పరిశీలించి పురోగతి వివరాలు దరఖాస్తుదారులకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చాప్రా, డిప్యూటీ కలెక్టర్ వంశీ కృష్ణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుల రద్దీతో ప్రయాణికుల అవస్థలు



44వ నెంబర్ జాతీయ రహదారి బోథ్ ఎక్స్‌రోడ్ వద్ద ఉదయం బస్సు కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు

బోథ్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ డిపో నుంచి బోథ్‌కు నడుపుతున్న ఆర్టీసీ బస్సులను తగ్గించడంతో బోథ్ ప్రాంత ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆదిలాబాద్ డిపో నుంచి ఉదయం 7.30గంటలకు వెళ్లే బస్సుతో పాటు మరో బస్సును ఆరు ట్రిప్పులు రద్దు చేయడంతో ప్రయాణికులు సతమతమవుతున్నారు. ఆర్టీసీ వారికి రావాల్సిన రెండు అద్దె బస్సులు రద్దు కావడంతో ప్రయాణికులుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

బస్సుల కొరత ఉంది.. డీఎం

ఆదిలాబాద్ డిపోలో బస్సుల కొరత ఉందని బోథ్‌కు పంపించాల్సిన రెండు అద్దె బస్సులు రద్దు కావడం జరిగిందని ఆర్టీసీ డిపో మేనేజర్ తెలిపారు. త్వరలోనే టెండర్లు పిలుస్తామని బస్సులు వచ్చేంత వరకు ఓపికగా ఉండాలన్నారు. కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు తమకు కలుగుతున్న అసౌకర్యాలు గురించి తమ దృష్టికి తేవడం జరిగిందని ఆమె వివరించారు.

సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

▸▸ ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : బాధితుల సమస్యల పట్ల బాధ్యతగా వ్యవహరించి వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారి చేశారు. సుదూర ప్రాంతాల ప్రజలు తనకు సమాచారం అందించాలన్నా, ఫిర్యాదులను తెలియజేయాలన్నా వాట్సాప్ ద్వారా 8712659973 నెంబర్‌ను సంప్రదించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా అసాంఘిక కార్యకలాపాలు, నేరస్తులు, గంజాయి మాదకద్రవ్యాల సమాచారంతో పాటు... ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న వాట్సాప్ సందేశం ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ పాల్గొన్నారు.

పరిహారం జాడేది..

● పంటలు నీటమునిగిన రైతుల ఎదురు చూపులు



నాడు-నేడు భారీ వర్షాలకు దెబ్బతిన్న పత్తి (ఫైల్)

తాంసి, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): గత రెండు నెలల క్రితం భారీ వర్షాలకు తాంసి మండలంలో పత్తి పంటకు భారీ నష్టం వాటిల్లింది. సుమారు 760 ఎకరాలలో పంటలకు నష్టం వాటిల్లింది. భారీ వర్షాల కారణంగా పంటలు నీట మునిగాయి. పంట పొలాల్లో ఇసుక మేటలు పెట్టాయి. పంటలకు విల్టు తెగులు కూడా వ్యాపించాయి. అయితే ప్రభుత్వం ఎకరానికి పదివేలు ఇస్తామని ప్రకటించింది. దీంతో నష్టపోయిన రైతులు కొంత సంబరపడ్డారు కానీ ఇప్పటి వరకు కూడా పరిహారం జాడ లేకుండా పోయింది. దీంతో నష్టపోయిన రైతులు పరిహారం కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటి వరకు ఏ ఒక్క రైతుకు కూడా పరిహారం అందలేకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిహారం ఎప్పుడు ఇస్తారు.. అంటూ కనబడిన రాజకీయ నాయకునికి, అధికారులకు విన్నవి స్తున్నారు. అసలే ఈ సంవత్సరం పంటల దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది. ఎకరానికి కనీసం మూడు క్వింటాళ్ల దిగుబడి కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే పరిహారం కోసమే ఎదురుచూస్తున్నారు.

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

▸▸ ముదిరాజ్ మహాసభ నేతల పిలుపు

నేరడిగొండ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఈనెల 21వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవాలని ముదిరాజ్ సంఘం నేతలు పలువురు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం మండలంలోని కుమారి గ్రామంలో మత్స్యపారి శ్రామిక సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా ఉపాధ్యక్షుడు మందుల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అఖిల భారత కోలి సమాజ్ జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ బొజ్జ నారాయణ ముదిరాజ్ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర శివయ్య తదితరులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్‌లను మత్స్యకారులుగా గుర్తించాలని ఇప్పటికే అనేక పోరా టాలు చేయడం ఫలితంగా జీవో నెంబర్ 6ను అప్ప టి ప్రభుత్వం విడుదల చేసిందని దాని ప్రకారం



పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న నాయకులు

చెరువులు ఉన్న ప్రతి చోట ముదిరాజులకు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి పరీక్షలు లేకుండా మత్స్యకార సొసైటీలో ముదిరాజులకు సభ్యత్వం కలిపించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో రామనవేని శ్రీనివాస్ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు అంతకుముందు గుడియాత్నూర్ మండలంలోని ముత్తునూరు గ్రామంలో గూడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐల్వాడ్ పాండురంగ, శ్రీరామ్ మాధవ్, సత్యవన్, గోవింద్, గోకుల్, అభిజిత్‌తో ఇతరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిర్మల్ రూరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని 33/11 కేవీ ఆదర్శనగర్ సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు తెలిపారు. వేసవి కాలంలో నిరంతర విద్యుత్ సరఫరా చేయుటకు నిర్మిస్తున్నటువంటి 33 కేవీ టర్ లైన్ దృష్ట్యా ఆదర్శనగర్, జీఎస్ఆర్ కాలనీ, ఈద్‌గాం, గాయత్రిపురం, సిద్దాపూర్, సిద్దాపూర్ వాటర్ వర్క్స్, ఆస్రా కాలనీ, రాంనగర్, విజయనగర్ కాలనీ, భాగ్యనగర్, సోఫీ నగర్, డీ మార్ట్, కేజీబీవీ, ఇందిరమ్మ కాలనీ, ఇండస్ట్రీయల్ ఏరియా, సాగర్ కన్వెన్షన్ హాల్, మహమ్మదీయ మజీద్ ఏరియాలలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని కావునా వినియోగదారులందరూ సహకరించవలసిందిగా కోరుతున్నాము.

కలెక్టర్ క్యాంప్ కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ

నిర్మల్‌రూరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయ భవన నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి భూమి పూజ చేశారు. రూ. 8.10 కోట్లతో 5.38 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించే భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం భవన నిర్మాణానికి సంబంధించి అధికారులతో సమీక్ష నిర్వహించి, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్‌రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మాజీ ఉమ్మడి నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు సత్యం చంద్రకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపే విలాస్, పట్టణ అధ్యక్షుడు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, ఆఫీస్ సెక్రటరీ రాచకొండ సాగర్, ట్రెజరర్ అల్లం భాస్కర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఒడిసెల అర్జున్, నాయకులు, తాజా మాజీ కౌన్సిలర్లు సాదం అరవింద్, బిట్లింగ్ నవీన్, నరేందర్, శంకర్‌పతి, నరేష్, జాప ప్రసాద్, జట్టు దినేష్, సాత్విక్, రంజిత్, గంజి రాజు, సుంకరి రాజేష్, బంటి, ఈర్ల విజయ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

బాల్యవివాహాలు లేని భారత్‌పై అవగాహన

తాంసి, నవంబరు17 (ఆంధ్రజ్యోతి): బాల్యవివాహ ముక్తభారత్ 30 రోజుల క్యాంపెయిన్‌లో భాగంగా సోమవారం తాంసి మండలం కప్పర్ల, ఘోట్కూరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా మిషన్ శక్తి ఆధ్వర్యంలో పిల్లలకి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు బాల్య వివాహాల వలన కలిగే అనర్థాల పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ అశ్విని మాట్లాడుతూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా 7,8,9,10 తరగతి పిల్లలతో కిషోరీ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా పాఠశాలల్లోని బాలికలందరికి వారి తల్లి దండ్రులకు బాల్య వివాహాల పై చైల్డ్‌హెల్ప్‌లైన్ పై అవగాహన కార్యక్రమం చేపట్టామన్నారు. బాల్య వివాహాలకు సంబంధించి సమాచారాన్ని 1098 నెంబర్‌కి తెలియజేయాలని వారి వివరాలను చాలా గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఇందు లో చైల్డ్‌హెల్ప్‌లైన్ సూపర్‌వైజర్ వెంకటేశ్ మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావోలో భాగంగా ఆడపిల్లల సంరక్షణ గురించి, వారి హక్కులను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఇందులో చైల్డ్‌హెల్ప్‌లైన్ కేసువర్కర్ రాకేష్, ష్యూ ర్ ఎన్జీవో ప్రతినిధి సౌజన్య, ఆయా పాఠశాలల ప్రభుత్వహెచ్ఎం , ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న చైల్డ్‌హెల్ప్‌లైన్ సూపర్‌వైజర్

పత్తి రైతు గోస

(5వ పేజీ తరువాయి)

తరాక చేసిన అప్పులను తీర్చేమార్గం లేక అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అయిన సీసీఐ, ప్రైవేట్ వ్యాపారులు పత్తి రైతుల పై ఏ మాత్రం కనికరం చూపడం లేదు. పత్తి కొనుగోళ్ల పై ఎవరి వాదన వారిదే అన్నట్లుగా కనిపిస్తుంది. ముఖ్యంగా ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 .... నిబంధనలను ఎత్తివేయాలంటూ వ్యాపారులు పట్టుబడుతున్నారు. దీంతో జిల్లాలో సోమవారం పత్తి కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోయాయి. నిబంధనలతో సంబంధం లేకుండా జిన్నింగ్ మిల్లులన్నింటికి సమానంగా పత్తిని సరఫరా చేయాలని వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలో 33 జిన్నింగ్ మిల్లులు ఉండగా 11 జిన్నింగ్ మిల్లులకు మాత్రమే పత్తిని సరఫరా చేశారు. ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనే లేదు.దీంతో పత్తిని అమ్ముకునేందుకు రైతులు ఎదురు చూడాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. గందరగోళంగా మారినపత్తికొనుగోళ్లతో రైతులు దళారులను ఆశ్రయించి ఆదరబాదరగా అమ్మేసుకుంటు నష్టపోతున్నారు.

ధరల్లో కోతలు

సీసీఐ కఠినమైన నిబంధనలు విధిస్తూ పత్తి రైతులను నిండా ముంచుతుంది. తేమ శాతం పేరిటా ధరల్లో కోతలు విధిస్తుంది. తేమ 8నుంచి 12 శాతం ఉంటేనే సీసీఐ పత్తిని కొనుగోలు చేస్తుంది. ఆపైగా తేమఉంటే తిప్పి పంపుతున్నారు. దీంతో రవాణా ఖర్చుల భారం,శ్రమ పెరిగిపోతుంది.గత్యంతరం లేక క్వింటాల్‌కు రూ.1000కి పైగా నష్టమైన ప్రైవేట్‌కు అమ్మేసుకుంటున్నారు. ఇప్పటి వరకు వేల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసిన వందల మంది రైతులకే మద్దతు ధర దక్కింది.

మెజార్టీ రైతులకు మద్దతు దక్కడం లేదు

అసలేశీతాకాలం కావడంతో మంచు అధికంగా కురుస్తుంది. నవంబర్, డిసెంబర్ మాసాలలో సాధారణంగా తేమ ఎక్కువగానే ఉంటుంది. ఈ కారణంగా 15 నుంచి 30 వరకు తేమ వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. 8 తేమ శాతం తర్వాత ఒక్కోపాయింట్‌కు రూ.81.10ని తగ్గిస్తున్నారు. అయితే 8శాతం లోపు తేమ ఉన్న పత్తికి సీసీఐ బోనస్ ఇవ్వడం లేదని రైతులు చెబుతున్నారు. దీనికి తోడు సీసీఐ కొనుగోళ్ల పై పరిమితులు విధించడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. గతేడు ఎకరాన 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసిన సీసీఐ ఈ సారి 5 క్వింటాళ్లను తగ్గించి ఎకరాన 7 క్వింటాళ్లను మాత్రమే కొనుగోలు చేస్తుంది.

పత్తి రైతుల పై ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలోనే అధికంగా పత్తి పంటను సాగు చేసే జిల్లా పై బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక దృష్టిని సారించింది.గత కొద్ది రోజులుగా పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా బీఆర్ఎస్ పలు ఆందోళనలు, నిరసనలు చేపడుతు వస్తుంది. ఈ క్రమంలోనే మంగళవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జిల్లాలో పర్యటించనున్నారు.ఉదయం 10గంటలకు జిల్లాకు చేరుకుని ఆదిలాబాద్ మార్కెట్‌లో పత్తి, సోయా రైతులతో సమావేశం కానున్నారు. అనంతరం జిల్లా పార్టీకార్యాలయంలో ప్రెస్‌మీట్ నిర్వహిస్తారు. ఈయేడు సుమారుగా 17400ల ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. ఇప్పటి వరకు ప్రభుత్వం పంట నష్టం చెల్లించక పోవడాన్ని కూడా బీఆర్ఎస్ తీవ్రంగా పరిగణిస్తుంది. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు సిద్దమైంది. సీసీఐ ప్రైవేట్ వ్యాపారులుకుమ్మక్కై అన్నదాతలను నిలువుదోపిడి చేయడం పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

స్పెషల్ ఏజెన్సీ డీఎస్సీ వేయాలన్న డిమాండ్‌తో ధర్నా

ఆదిలాబాద్‌టౌన్,నవంబరు17(ఆంధ్రజ్యోతి): స్పెషల్ ఏజెన్సీ డీఎస్సీ వేసి ఏజెన్సీ ప్రాంతంలో వందశాతం రిజర్వేషన్ అమలు చేసే జీవో 3ను అమలుచేయాలని, గిరిజనసంక్షేమశాఖ పరిధిలో ఉన్నబ్యాక్‌లాగ్ ఉద్యోగాలను రెగ్యులర్ ప్రాతిపదికన గిరిజన అభ్యర్థులతో భర్తీ చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం, తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఏజీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న బ్యాక్ లాగ్ ఉద్యోగాలను గత కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేస్తున్నారని, వాటి కాల పరిమితి ఒక సంవత్సరం మాత్రమే అయినప్పటికీ రెన్యువల్ పేరుతో వాటిని యథావిధిగా ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. దీని కారణంగా ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీ యువత ఉద్యోగ నోటిఫికేషన్ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఉపాధ్యాయ పోస్టులను రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఏజెన్సీ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడంతో పాటు... ట్రైకార్ రుణాలు అందించి ఆదివాసీ యువతకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. ధర్నాలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఉయిక విష్ణు, జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్రం కిష్టన్న, జిల్లా సహాయ కార్యదర్శి కొట్నాక్ సక్కు, నాయకులు శిరీష, శైలజ, లక్ష్మి, రామకృష్ణ, పర్చాకి కోచ్‌లు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న నేతలు

'నేటి కేటీఆర్ జిల్లా పర్యటన విజయవంతం చేయండి'

నేరడిగొండ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు రానున్నారని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డులో పత్తి రైతుల ఎదుర్కొంటున్న సమస్యల పై మాట్లాడేందుకు వస్తున్నందున నియోజకవర్గనాయకులు, కార్యకర్తలు రైతు సంఘాలు రైతులు హాజరై విజయ వంతం చేయాలని ఉదయం 8.30 గం టల నేరడిగొండ టోల్ ప్లాజా వద్ద కేటీ ఆర్‌కు స్వాగతం పలకనున్నందున స్థా నిక నాయకులు హాజరు కావాలని కోరా రు.

వయోవృద్ధుల నడక ర్యాలీ

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : వయోవృద్ధుల వారోత్సవాల సందర్భంగా సోమవారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాంగణం నుంచి జగ్జీవన్ రామ్ చౌక్ వరకు వయోవృద్ధుల నడక ర్యాలీ నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి మిల్క ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో సీనియర్ సిటిజన్‌లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జిల్లా వయోవృద్ధుల సమాఖ్య సభ్యులు, సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది కలిసి ర్యాలీ లో పలు అంశాలపై అవగాహన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి జే. శ్రీనివాస్, అధికారులు యశోద, జిల్లా సమైక్య అసోసియేట్ అధ్యక్షులు గంగాధర్, సభ్యులు దయాకర్ రెడ్డి, ఈ. ప్రకాష్, శ్యాం రాజ్ గౌడ్, ఆర్. కిషోర్, దేవన్న, పోశెట్టి పాల్గొన్నారు.

ఆరోగ్య పాఠశాల పై కళాజాత ప్రదర్శన

ఉట్నూర్, నవంబర్17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆరోగ్య పాఠశాలకు ఆరు సూత్రాలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కళాజాత బృందం వారిచే ఆరోగ్య పాఠశాల కోసం కళాకారులు పాటల రూపంలో ఆరు సూత్రాలను విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రాముఖ్యతను విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, గురువుల యొక్క మార్గదర్శనాన్ని అనుసరించి తమ లక్ష్యాలను సాధించుకోవాలని విద్యార్థులకు పాటల రూపంలో వివరించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాదవ్‌రమేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు మేస్రం గోవింద్‌రావు, రాథోడ్‌శంకర్, గోడం ఆశీష్‌లు పాల్గొన్నారు.

రైతుల సమస్యలపై పట్టింపు లేని ప్రభుత్వాలు



రైతులతో మాట్లాడుతున్న మాజీమంత్రి జోగురామన్న

ఆదిలాబాద్‌టౌన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టనట్లు వ్యవహరిస్తున్నాయని మాజీ మంత్రి జోగు రామన్న ఆరోపించారు. సోమవారం స్థానిక మార్కెట్ యార్డులో సోయా పంట కొనుగోళ్లను ఆయన పరిశీలించారు. రై తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. తేమ శాతం నిబంధనలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని, నూతన నిబంధనల్లో సడలింపు చేయాలని డిమాండ్ చేశారు.

ఏజెన్సీ ఎస్సీలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

నార్నూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఏజెన్సీ ప్రాంతంలో నివాసం ఉన్న చాలా మంది ఎస్సీ ప్రజలు ఇండ్లు లేవని అలాంటి వారిని గుర్తించి వెంటనే ప్రభుత్వ పరంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని దళిత జేఏసీ ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ జాదవ్ రాందాస్ అన్నారు. సోమవారం నార్నూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నూతనంగా వచ్చిన ఎంపీడీఓ పుల్లారావును సంఘ నాయకులతో కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతంలో ఎస్సీ ప్రజలకు జీవనస్థితి గతిపై చర్చించి ప్రభుత్వపరంగా న్యాయం జరిగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో సూర్యవంశీ శశాంక్, కలవలే రాజ్ విర్, సంతోష్ భోస్లే, శుభం వాగ్మరే పాల్గొన్నారు.

23న ఆదివాసీ ధర్మ యుద్ధ భారీ బహిరంగ సభ

ఆదిలాబాద్‌టౌన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23 న ఉట్నూర్ లోనీ ఎంపీడీఓ గ్రౌండ్స్‌లో ఆదివాసీ సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వ ర్యంలో ఆదివాసుల ధర్మ యుద్ధ భారీ బహిరంగ సభను నిర్వహించను న్నట్లు తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ తెలిపారు. స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని సభ గోడ ప్రతులను విడుదల చేశారు. లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలన్న ప్రధాన డిమాండ్‌తో చేపట్టనున్న సభకు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పత్తి రైతుకు శాపంగా మారిన నిబంధనలు

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వాతావరణ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తేమతో సంబంధం లేకుండా కొనుగోళ్లు చేయాలని తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కోకన్వీనర్ మూడ శోభన్ డిమాండ్ చేశారు. సీసీఐ నిబంధనలను వ్యతిరేకిస్తూ సోమవారం తెలంగాణ పత్తి రైతుల సంఘం ఆధ్వర్యంలో సీసీఐ రీజినల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్లకార్డులను ప్రదర్శిస్తూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిబంధనల పేరిట రైతులను నట్టేట ముంచుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రైతుల సంఘం జిల్లా కన్వీనర్ రామన్న, కార్యదర్శులు స్వామి, టీఏజీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్, సక్కు పాల్గొన్నారు.

జనావాసాల మధ్యన మద్యం షాపును ఏర్పాటు చేయొద్దు

బోథ్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): బోథ్ మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న నాలుగవ వార్డులో జనవాసాల మధ్యన మద్యం షాపును ఏర్పాటు చేసేందుకు టెండర్ దక్కించుకున్న వ్యాపారులు సన్నాహాలు చేస్తున్నారని మద్యం షాపును ఏర్పాటు చేయడం వల్ల జనవాసాల్లో ఉండే వారికి ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొంటూ సోమవారం ఆదిలాబాద్ జిల్లా ఎక్సైజ్ ఎస్పీకి స్థానిక కాలనీవాసులు వినతి పత్రం ఇచ్చారు. స్థానిక పరిస్థితులను అర్థం చేసుకుని వైన్‌షాపు జనవాసాల మధ్యన ఏర్పాటు చేయకుండా చూడాలని వారు కోరారు. ఈ విషయమై పరిశీలిస్తామని ఎక్సైజ్ ఎస్పీ పేర్కొన్నట్లు వారు తెలిపారు.

ముగిసిన కార్తీక మాసం



ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

తాంసి,నవంబరు 17 (ఆంధ్రజ్యోతి):కార్తీక పౌర్ణమి ముగింపు సోమవారం రోజు న కార్తీక స్నానం చేసి భక్తులు ఊరేగింపు నిర్వహించారు. హస్నాపూర్, వడ్డాడి, కప్పర్ల, తాంసి గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారంతో కార్తీకమాసం పూర్తి కావడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజామునే కార్తీక స్నానాన్ని ఆచరించి ఆలయాలకు వెళ్లి ప్రత్యేకపూజ నిర్వహించారు. రామేశ్వర ఆలయంలో శివలింగానికి అభిషేకం నిర్వహించారు. చిన్నలు, పెద్దలు భక్తి గీతాలు ఆలపిస్తూ పొన్నారి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. మొత్తం మీద కార్తీక మాసం చివరి సోమవారం కార్యక్రమం ఘనంగా ముగిసింది.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

దిలావర్‌పూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని దిలావర్‌పూర్ పీఏసీఎస్ చైర్మన్ పీవీ రమణారెడ్డి అన్నారు. సోమవారం బన్సపల్లి, టెంబుర్ని గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ..ఏ గ్రేడ్ వరి ధాన్యం రకానికి రూ. 2,389, బిగ్రేడ్ వరి ధాన్యం రకానికి రూ. 2,369ల మద్దతు ధర లభిస్తుందన్నారు. బి. గ్రేడ్ రకానికి రూ. 500ల బోనస్ చెల్లించనున్నట్లు చెప్పారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కే. చిన్న భోజన్న, డైరెక్టర్లు గడ్డంపద్మ, సూర్యరెడ్డి, మాజీ సర్పంచ్‌భీమ్‌సేన్, తదితరులు పాల్గొన్నారు.

ఓటు బ్యాంకు రాజకీయాల కోసం రేవంత్‌రెడ్డి సర్కార్

ఖానాపూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం రాజ్యం తేవడమే లక్ష్యంగా రేవంత్ సర్కార్ కుట్ర చేస్తుందని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ ఆరోపించారు. సోమవారం పట్టణంలోని పద్మశాలి సంఘ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రితేష్ రాథోడ్ మాట్లాడారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిన వెంటనే అసదుద్దీన్ ఓవైసీని సన్మానించడం ముమ్మాటికీ హిందువులను అవమానించడమేనన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఓటు బ్యాంకు రాజకీయాల కోసం రేవంత్ రెడ్డి సర్కార్ ముస్లింలకు ప్రాధాన్యతనిస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తోందన్నారు. ఇకనైనా రాష్ట్రంలో హిందువులు మేల్కొనకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్రంలో నిజాం తరహా పాలన సాగడం ఖాయ మన్నారు. హిందువుల సంరక్షణకు భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉంటుందన్నారు. దేశ ప్రజల కోసం ప్రధాని మోదీ నిత్యం 18 గంటల పాటు శ్రమిస్తున్నారన్నారు. దేశంలో 10 లక్షల మంది హిందువులను చంపాలనే కుట్రను ఇటీవలే కేంద్రం ఛేదించిందన్నారు. ఇప్పటికైనా హిందువులు ఓటు బ్యాంకుగా మారకపోతే రాష్ట్రం తుర్కిస్తాన్‌గా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మదిరే శ్రీను, పట్టణాధ్యక్షుడు కీర్తి మనోజ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు కొండవేణి రమేష్, జెట్టి సురేందర్, పుప్పాల పవన్, పట్టణ నాయకులు ఎనగందుల నారాయణ, దనిపెల్లి సుధాకర్, గోదాపురం సందీప్, దుర్గి అజయ్, బత్తుల నారాయణ, అడిదెల మహేష్, తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రితేష్ రాథోడ్

రవీంద్ర భారతిలో స్వప్న నృత్య కళా ప్రదర్శన

తలమడుగు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): హైదరాబాదులోని రవీంద్ర భారతిలో నిర్వహించిన నృత్య కళ ప్రదర్శనలో అదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఎ.స్వప్న పాల్గొని నృత్య ప్రదర్శనను ప్రదర్శించారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ చిన్నతనం నుంచి కష్టపడి నృత్యం కూచిపూడి నేర్చుకోవడం జరిగింది. జిల్లా కేంద్రంలోని డాక్టర్ ఏకవీర మేడం దగ్గర శిక్షణ పొందడం జరిగిందన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ వివిధ కార్యక్రమాల్లో నృత్య ప్రదర్శన నిర్వహించడం జరిగిందన్నారు. అంతేకాకుండా జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రిలో నర్సింగ్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తూ భర్త సహకారంతో నృత్య ప్రదర్శన నిర్వహించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ఖానాపూర్ సీఐ అజయ్ కుమార్

ఖానాపూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మత్తు పదార్థాలకు దూరంగా ఉంటేనే యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఖానాపూర్ సీఐ అజయ్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఖానాపూర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి సమాజంలో యువత డ్రగ్స్‌కి బానిసగా మారుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. మత్తు పదా ర్థాల వైపు యువత ఆకర్షితులవ్వకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరంతర కార్యక్రమాలు చేపడుతున్నామని సీఐ స్పష్టం చేశారు. నషా ముక్త్ భారత్ అభియాన్ పేరిట యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఆయన కొని యాడారు. ఈ వేర్వేరు కార్యక్రమాలకు ఎంఈవో సంధ్యారాణి, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, బజరంగ్ దళ్ నిర్మల్ జిల్లా సంయోజక్ కాశవేణి ప్రణయ్, తంగళపెల్లి రాజశేఖర్, జోగు లోకేష్, చంద్రశేఖర్, సాయి ప్రణీత్, తాళ్ల భూమేష్, బజరంగ్ దళ్ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

అనుమతులు లేకుండా పంట కొనుగోలు

బోథ్,నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): సోనాల మండలం కేంద్రంలో అనుమతులు లేకుండా మొక్కజొన్న పత్తి పంట కొనుగోలు చేస్తున్న దుకాణాన్ని సీజ్ చేసినట్లు స్థానిక తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్ తెలిపారు. మొక్కలతో పాటు 60కిలోల పత్తిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం సరిహద్దుల్లో ఉన్న ఘన్పూర్‌చెక్‌పోస్టును తనిఖీ చేయడం జరిగింది. అనుమతులు లేకుండా పంట కొనుగోలు చేపడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ కార్యదర్శి విఠల్, శ్యాంసుందర్‌రెడ్డిలు ఉన్నారు.

నర్మదేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

బోథ్, నవంబరు17 (ఆంధ్రజ్యోతి) : బోథ్ మండలం సరిహద్దు అడవుల్లో ఉన్న నర్మదేశ్వర స్వామి శివాలయాన్ని సోమవారం బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి మహారాజ్‌తో చర్చించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులతో సమావేశమై వసతుల గురించి చర్చించడం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తులశ్రీనివాస్, వైస్ ఎంపీపీ డాక్టర్ వీణస్వామి, మండల ఆర్టీ కన్వీనర్ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్‌యాదవ్, గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ రమణగౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు అల్లకొండ ప్రశాంత్, మండల పార్టీ నాయకులు ఎలుక రాజు, యూత్ అధ్యక్షులు ప్రవీణ్‌తో పాటు పలు గ్రామాల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ఏజెన్సీ ఎస్సీలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

నార్నూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఏజెన్సీ ప్రాంతంలో నివాసం ఉన్న చాలా మంది ఎస్సీ ప్రజలు ఇళ్లు లేవని అలాంటి వారిని గుర్తించి వెంటనే ప్రభుత్వ పరంగా ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని దళిత జేఏసీ ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ జాదవ్ రాందాస్ అన్నారు. సోమవారం నార్నూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నూతనంగా వచ్చిన ఎంపీడీఓ పుల్లారావును సంఘ నాయకులతో కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతంలో ఎస్సీ ప్రజలకు జీవనస్థితి గతిపై చర్చించి ప్రభుత్వపరంగా న్యాయం జరిగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో సూర్యవంశీ శశాంక్, కలవలే రాజ్ విర్, సంతోష్ భోస్లే, శుభం వాగ్మరే పాల్గొన్నారు.

ఓటు చోరీకి వ్యతిరేకంగా నిరసన

నేరడిగొండ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఓటు చోరీకి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మహా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించడం ప్రతి పౌరుని బాధ్యత అని పేర్కొన్నారు. ఓటర్ల నమోదుపై దాడి చేసే బీజేపీ కుట్రలకు, వాటికి సహకరిస్తున్న ఎన్నికల కమిషన్ చర్యలకు యువత ఎదిరించాలని పిలుపునిచ్చారు.ప్రజలు నమ్మిన ఓట్లను రక్షించడానికి, స్వచ్ఛమైన ఎన్నికల కోసం యువత ముందుకురావాలని పిలుపునిచ్చారు.

అంగన్‌వాడీ చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలి

- బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి

పెంబి, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వేణునగర్ గ్రామానికి చెందిన అంగన్‌వాడీ చిన్నారి పుష్ప కుటుంబానికి న్యాయం చేయాలని బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సల్ల నరేందర్ రెడ్డి, తాజా మాజీ వైస్ ఎంపీపీ గంగారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్, రాధా రమేష్, బీఆర్ఎస్ నాయకులు గోవింద్, మహేందర్, నర్సారెడ్డి, కొక్కుల ప్రదీప్, గ్రామస్థులు అర్జున్, రమేష్, బాధిత కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.

అండర్- 17 బాల బాలికల క్రికెట్ ఎంపిక

నిర్మల్ రూరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న అండర్-17 బాల బాలికల క్రికెట్ ఎంపిక పోటీలు ప్రారం భించారు. జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ... ఇష్టమైన క్రికెట్ ఎంపిక పోటీలకు ముఖ్య అతిథిగా వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, క్రికెట్ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ చూపి జిల్లా స్థాయిలో ఎంపికై రాబోయే రోజుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అదేవిధంగా జాతీయ స్థాయికి ఎంపికై జిల్లా పేరును నిలపాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ రవీందర్ గౌడ్, కన్వీనర్ రాజు నాయక్, పీజీ పీఈటీఏ ప్రధాన కార్యదర్శి వన్నెల భూమన్న, టీఎస్పీ ఈటీఏ అధ్యక్షులు అంబాజీ, ప్రధాన కార్యదర్శి డేవిడ్ బెన్హర్, టీఆర్‌టీఎఫ్ అధ్యక్షుడు దర్శనం దేవేందర్, టీజీ పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్, టీఎస్ యూటీఎఫ్ సెక్రటరీ పెంట అశోక్, నిర్మల్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు రమణారావు, ఎం. శ్రీనివాస్, శ్రీనివాస్, నచ్చేందర్, మారుతి, కోచ్ సుదర్శన్, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

ఇంకా అందని ప్రోత్సాహక ఆర్థిక సహాయం

- సొంత డబ్బులతోనే పండుగ చేసుకున్న ఆదివాసులు
- ఆదిలాబాద్ డివిజన్‌లో 213 గుస్సాడీ బృందాలు



దండోరా ఆడుతున్న ఆదివాసీ మహిళలు

తలమడుగు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి):భారతదేశ సాంస్కృతి సాంప్రదాయాల పండుగలు పండుగలో అతి ముఖ్యమైన పండుగ ఆదివాసుల గుస్సాడి పండుగ ఈపండుగను మరింత ప్రోత్సాహించి భావితరాలకు అందించాలని సంకల్పంతో గత టీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ ఆయంలో ప్రతి గుసాడి బృందానికి ప్రభుత్వం తరఫున రూ.పదివేల లను ప్రోత్సాహం కింద ఆర్థిక సాయం అందించారు . కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చాక గత సంవత్సరం గుస్సాడి బృందాలకు రూ.15 వేలను అందించినప్పటికీ ఈ సంవత్సరం దీపావళి పండుగ ముగిసినప్పటికీ ఆదివాసి గిరిజన గుసాడి బృందాలకు ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహం రాకపోవడంతో ఆదివాసి గిరి జనులు నిరుత్సాహంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవ త్సరం దీపావళి పండుగ రోజున ఆదివాసి గిరిజనులకు ఐటిడిఏ అధి కారులు.. ప్రతి గోసాడి బృందానికి 15 రూపాయల నగదు అందించే వారు కానీ ఈ సంవత్సరం పండుగ ముగిసిన ఇప్పటి వరకు అందిం చలేదు. ఆదిలాబాద్ డివిజన్‌లో దాదాపు 213 గుస్సాడి బృందాలు ఉన్నాయి. వీరికి ఒక్కొక్క బృందానికి 15 వేలు అందిస్తే దాదాపుగా రూ. 3195000 రావాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి సంబంధిత శాఖ అధికారులకు ఎలాంటి ఆదేశాలు రాలేదు. కాగా ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం వచ్చిన రాకున్నా గుసాడి పండుగను ఆదివాసులు తలో కొంత జమ చేసుకొని పండుగను జరుపుకున్నారు. ఈ సంవత్సరం పంటలు సక్రమంగా లేక పండిన పంటలను విక్రయించేందుకు మార్కెట్ కూడా ప్రారంభం

ఏజెన్సీ ప్రాంతాల్లో నిర్లక్ష్యం ఎందుకు?



వాగులు దాటి వెళ్తున్న ఆదివాసులు



పునగూడలో గుంతలు పూడ్చుతున్న గ్రామస్థులు

- రోడ్లను మేము బాగు చేస్తే ప్రభుత్వం ఎందుకు?
- అధ్వానంగా ఉన్న రోడ్లు
- పట్టించుకోని అధికారులు

నార్నూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కురిసిన భారీ వర్షాల తాకిడికి గాదిగూడ మండలంలోని రోడ్లు అధ్వానంగా మారాయి. ఏ రోడ్డును చూసినా కంకర తేలి, గుంతలు పడి వర్షం నీరు నిలిచి బురదమయంగా మారాయి. అంతేకాకుండా కొన్ని ప్రాంతాల్లోని రోడ్లు వర్షపు నీటితో చిన్న కుంటలను తలపిస్తుండడంతోవాహనదారులకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. అత్యవసర సమయం పరిస్థితుల్లో గుంతల రోడ్లపై అంబులెన్స్ డ్రైవర్లు ఇబ్బందులు పడతున్నారు. అంతే కాకుండా ఆశవర్కర్లు గ్రామాల్లో సేవలు అందించాలంటే కత్తిమీద సాము లాంటిదే ప్రాణాలకు తెగించి మోకాల లోతులలోకి దిగి మారుమూల గ్రామాలకు వెళ్లి వైద్య సేవలు అందించాల్సిందే రాక పోకలు సాగించాలంటే వంతెనలేక ఇబ్బందులు పడుతున్న గ్రామస్థులు అధికారులు. దీంతో సమయానికి రోగులకు దవాఖానలకు చేర్చ లేకపోతున్నారు. మండలకేంద్రాల నుంచి గ్రామాలకు వెళ్లే రోడ్లతోపాటు గ్రామాల్లో అంతర్గత రోడ్లు ఎక్కడ చూసినా గుంతలతో దర్శనమిస్తు న్నాయి. వర్షాకాలంలోనే రోడ్ల గురించి జిల్లా కలెక్టర్ రాజర్షిషాను ఆదివాసీ నాయకులు కలిసి వినతి పత్రాన్ని అందజేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మరమ్మతులు చేపట్టకపోవడంతో వాహనదారులు ప్రాంత ఆదివాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇక గత్యంతరం లేదని స్వయంగా గ్రామ స్తులు గుంతలు పూడ్చే పని చేస్తున్నారు. రోడ్లు తాము బాగు చేస్తే ప్రభుత్వం ఎందు కని ఆదివాసులు ప్రశ్నిస్తున్నారు. ఇంత జరుగుతున్న అధికా రులు మాత్రం అసల పట్టించుకోవడం లేదని ఆవేదనకు గురవుతున్నారు.

మా ఆదివాసుల ప్రాణాలకు రక్షణ ఎక్కడ..?



ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతాల్లో నివాసం ఉన్న ప్రజలపై నిర్లక్ష్యం చూపిస్తున్నారు. జిల్లాలోనే వెనుక బడిన మండలాలైనా నార్నూర్, గాదిగూడలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. జిల్లా అధికారులు పరిపాల యంత్రాంగం అసలు సహకరించడం లేదు. దేశంలో మంచి పేరు సాధించిన ఇక్కడ మాత్రం ఆదివాసులు భరిస్తున్న నరకం అంత ఇంత కాదు. మాకు కావాల్సిన విద్య, వైద్యం, రోడ్లు ఇవే మాకు సరిగా లేనప్పుడు ఎలా అభివృద్ధి సాధ్యమవుతుంది. ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కరించపోతే రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తాం.

- పెందుర్ సంతోష్, ఆదివాసీ విద్యార్థి సంఘం,జిల్లా అధ్యక్షుడు

క్రైం సమాచారం

డ్రంకెన్ డ్రైవ్ కేసులో నిందితుడికి ఆరు రోజుల కఠిన కారాగార శిక్ష

నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల

నర్సాపూర్(జి),నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలను కఠినతరం చేసిన నేపథ్యంలో మద్యం తాగి వాహనం నడిపిన ఒక వ్యక్తికి కోర్టు ఆరు రోజుల జైలు శిక్ష విధించింది. నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన షేక్ ఆయుబ్ అనే వ్యక్తి డ్రంకెన్ డ్రైవ్ కేసులో పోలీసులకు పట్టుబడ్డాడు. ఈ ఘటనపై పోలీసులు తక్షణమే కేసునమోదు చేసి, దర్యాప్తుపూర్తి చూసి నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. మంగళవారం జరిగిన విచారణలో రెండో తరగతి మేజిస్ట్రేట్ ప్రత్యేక న్యాయాధికారి నర్సయ్య నిందితుడైన షేక్ ఆయుబ్‌కు మోటార్ వాహనాల చట్టం కింద ఆరు రోజుల కఠిన కారాగార శిక్షను విధిస్తూ తీర్పుచెప్పారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ..మద్యం తాగి వాహనాలు నడపడం అనేది అత్యంత తీవ్రమైన నేరం. ఈచర్య వల్ల తమతో పాటు ఇతరుల అమాయక ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టడం జరుగుతుంది. నిర్మల్ జిల్లాలో ఇలాంటి ప్రమాదకరమైన డ్రైవింగ్‌ను పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరు. చట్టాన్ని ఉల్లంఘించే వ్యక్తులపై కఠిన చర్యలు కొనసాగుతాయి. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించి, సురక్షితమైన డ్రైవింగ్ ద్వారా ఇతరుల భద్రతకు భరోసా ఇవ్వాలని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

గిరిజన యువకుడి ఆత్మహత్య



వెట్టిశ్రావణ్(ఫైల్)

ఉట్నూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని హనుమాన్‌నగర్‌కు చెందినవెట్టి లతబాయి కుమారుడు వెట్టిశ్రావణ్(26) గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఉటూర్ ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మృతుడి తల్లి వివరాల ప్రకారం.. గత కొన్ని రోజులుగా ఎలాంటి పని లేక ఇబ్బందులు పడుతున్న తన కుమారుడు ఆన్‌లైన్ బెట్టింగ్‌లో రూ.30వేలు పోగొట్టుకున్నాడని, చేతిలో డబ్బులు లేక ఏ పని దొరకక జీవితంపై విరక్తి చెంది గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పూనుకున్నాడని తెలిపింది. ఆదివారం రాత్రి 11గంటల 20 నిమిషాలకు ఆసుపత్రికి వెళ్తున్నానంటూ ఇంటి నుంచి వెళ్లడంతో మండల కేంద్రంలోని ఉన్న తన అల్లుడికి ఫోన్ ద్వారా సమాచారం అందించి తాను కూడా వెంటనే ఆసుపత్రికి చేరుకున్నానని అప్పటికే గడ్డిమందు తాగి వచ్చినట్లు తెలపడంతో ఆసుపత్రిలో వైద్యులు వైద్యం అందిస్తుండగా సోమవారం ఉదయం నాలుగు గంటలకు మృతి చెందాడని తెలిపింది. తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దేశీదారు విక్రయించిన వారికి జరిమానా



గుడుంబా విక్రయిస్తున్న వారిని విచారిస్తున్న సీఐ జుల్ఫికర్

ఇచ్చోడ/బోథ్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): సోనాల మండలంలోని గుట్టపక్క తండాకు చెందిన మట్టచందర్‌సింగ్ పలుమార్లు దేశీదారు మద్యం విక్రయాలు జరపడంతో ఆయనకు 30వేలు జరిమానా సోనాల తహసీల్దార్ విధించడం జరిగిందని ఎక్సైజ్ సీఐ జుల్ఫికర్‌అహ్మద్ తెలిపారు. అంతేకాక గుడిహత్నూర్ మండలంలోని ముత్తునూరు గ్రామానికి చెందిన రామంచల జమున అనే మహిళ గుడుంబా తయారు చేసి పలుమార్లు విక్రయించినందుకు గాను గుడిహత్నూర్ తహసీల్దార్ రూ.20వేలు జరిమానా విధించారన్నారు. ఎవరైనా గుడుంబా మహారాష్ట్ర మద్యం విక్రయించిన కేసులు తప్పవని ఎక్సైజ్ సీఐ హెచ్చరించారు.

బోథ్ డెవలప్‌మెంట్ ఫోరం అడ్మిన్‌లపై కేసు నమోదు

బోథ్,నవంబరు17(ఆంధ్రజ్యోతి):బోథ్‌డెవలప్‌మెంట్‌ఫోరమ్ అనే వాట్సాప్ గ్రూపులో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టిన శ్రీనివాస్ అనే వ్యక్తి అడ్మిన్‌తో పాటు రమేష్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని బోథ్ ఎస్సై శ్రీసాయి తెలిపారు.సామాజిక మాధ్యమాలలో ఇరువర్గాల ప్రజలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టడంతో వీరిపై కేసులు పెట్టడం జరిగిందన్నారు.క్రిమినల్ కంటెంట్ వచ్చి ఏమేసేజ్ పెట్టిన వారిపైన కేసులు నమోదు చేయడంతో పాటు గ్రూప్‌అడ్మిన్‌లపై చర్యలు తీసుకుంటామన్నారు.

రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ

దస్తురాబాద్/ఉట్నూర్,నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బుట్టాపూర్, రాంపూర్, ఆకొండపేట గ్రామాల్లో ఐకేపీ ద్వారా, భూత్కూర్, గొడి సిర్యాల గొండుగూడ, కొత్త పెద్దూర్ ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సోమవారం ప్రారంభించారు. రైతులను రాజు చేయడమే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన అని అన్నారు. అనంతరం మండలానికి చెందిన సంగీత ప్రవీణ్ రావు విద్యార్థులకు అందించిన స్పోర్ట్స్ యూనిఫామ్‌లను ఎమ్మెల్యే విద్యార్థులకు పంపిణీ చేశారు. తహసీల్దార్ విశ్వంబర్, ఎంపీడీవో సునీత, ఎంఈవో గంగాధర్, ఏఈ చందన్, డీఈ, ఏఎంసీ చైర్మన్ భూషణ్, పీఏసీఎస్ చైర్మన్ శైలజ రమేష్ రావు, ఏంపీఎం గంగాధర్, సీసీలు శేషు, లావణ్య, మండల అధ్యక్షుడు మల్లేష్, యూత్ అధ్యక్షుడు నరేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఇసుక ట్రాక్టర్ నడుపుతున్న ఎమ్మెల్యే

ప్రజల ప్రయోజనం కోసమే సాండ్ బజార్

ఉట్నూర్ మండలంలోని కవ్వాల్ టైగర్‌జోన్ ప్రాంతంలోని ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వ మైనింగ్ కార్పొరేషన్ ద్వారా సాండ్ బజార్ ఏర్పాటు చేయించడం జరిగిందని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మబొజ్జుపటేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ రెంటల్ క్వార్టర్స్ ప్రాంతంలో సాండ్ బజార్‌ను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్‌తో కలిసి ప్రారంభించారు. ఈ ప్రాంతంలో ఇళ్లకట్టే వారికి ఇసుక సమస్య ఉందని అన్నారు. అటవి ప్రాంతం నుంచి ఇసుక తెచ్చుకునే వీలు లేక పోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలోనైతం ఇసుక సమస్య రావడంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ముందుగా సాండ్ బజార్ నుంచి ఇసుక అమ్మి, ఆ తర్వాత ప్రజల ప్రయోజనం కోసం కూడాఅమ్మడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులు నిర్మాణాల వేగం పెంచాలన్నారు. ఈ ప్రాంతంలోని ట్రాక్టర్ యజమానులు సైతం ఎ లాంటి ఇబ్బందికి గురికావొద్దని వారికి కూడా ఉపాధి లభించేలా సాండ్ బజార్ నుంచి లబ్దిదారులకు ట్రాన్స్‌పోర్టు చేసే అవకాశం కల్పిస్తామన్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ ఉట్నూర్ మండలంలో 2600 ఇందిర్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, జిల్లాలోపదివేల ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అటవీ ప్రాంతాల నుంచి ఇసుక తెచ్చే వీలు లేనందున ఎమ్మెల్యే బొజ్జుపటేల్ కృషితో ప్రభుత్వం సాండ్ బజార్ ఏర్పాటు చేసిందన్నారు. జిల్లా ఇన్‌చార్జీ మంత్రితో పాటు పరిశ్రమల మంత్రి వివేక్ వెంకటస్వామి ఇలా సహకారంతో మంజూరు అయిందన్నారు. లబ్దిదారులు ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేసుకుని ఇసుక తీసుకు వెళ్లాలన్నారు. ఇది ఇలా ఉండగా మొదటి ఇసుక ట్రాక్టర్‌ను ఖానాపూర్ సభ్యులు వెడ్మబొజ్జుపటేల్ నడిపి వేవింగ్ మెషీన్ పైకి తెచ్చారు. ఎమ్మెల్యే పక్కన పీఓ యువరాజ్ మర్మాట్ కూడా కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, టీజీఎండీసీ పీఓ వెంకటేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్, వైస్ చైర్మన్ జయవంతరావు, దూట రాజేశ్వర్, లింగంపల్లి చంద్రయ్య, ఇక్బాల్, భాగ్యలక్ష్మీ, దాసండ్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

దిలావర్‌పూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలోని దిలావర్‌పూర్, నిర్మల్ పట్టణం, నిర్మల్ రూరల్, మామడ, నర్సాపూర్, సోన్, లక్ష్మణచాంద మండలాలకు చెందిన 31 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సోమవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..వివిధ అనారోగ్య కారణాల వల్ల ప్రైవేట్ ఆసుపత్రు లలో చికిత్స పొందిన వారు తప్పనిసరిగా సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో జిల్లా, పట్టణ,మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నెట్‌బాల్ జోనల్ స్థాయి క్రీడాకారుల ఎంపిక

బోథ్,నవంబరు17(ఆంధ్రజ్యోతి):సోనాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జోనల్ స్థాయి నెట్‌బాల్ క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ పాఠశాల విద్యార్థులు పోటీలకు రావడం జరిగింది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి ఆడే రామేశ్వర్ సాయికుమార్, సోనాల ఫిజికల్ డైరెక్టర్ శైలజ, వివిధ జిల్లాల కోచ్ సభ్యులు హాజరయ్యారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పోటీలకు ఎంపిక చేయడం జరిగింది.కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సచిన్‌దేశ్‌పాండే పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్కరించాలి

- ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్



ఉట్నూర్‌లో అర్జీలు స్వీకరిస్తున్న ఐటీడీఏ పీఓ

ఉట్నూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి):ప్రతి సోమవారం ఐటీడీఏలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పై క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అధికారులను ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పై అర్జీదారుల నుంచి దరఖాస్తులు పీఓ స్వీకరించారు. ఇంద్రవెల్లి మండల కేంద్రానికి చెందిన రేఖ తనకు పట్టా మంజూరు కోరుతూ అర్జీ సమర్పించారు. ఇచ్చోడ మండలం గండిబోల్ గ్రామానికి చెందిన శాంతబాయి తనకు కిరాణ లోన్ ఇప్పించమని, గుడిహత్నూర్ మండలం తోషం గ్రామానికి చెందిన జరాబాయి తనకు గొర్రెలలోన్ మంజూరు చేయాలని అర్జీలు సమర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జేసీసీ ఇన్‌చార్జీ డీఎం సందీప్‌కుమార్, ఇన్‌చార్జీ ఏపీఓ జనరల్ దామోదరస్వామి, జేడీఎం నాగభూషణం, మేనేజర్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాజుల పండుగ

తాంసి,నవంబరు 17(ఆంధ్రజ్యోతి):గాజుల పండుగను సోమ వారం మండలంలోని ఆయా గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. గత 40 రోజుల నుంచి ఆయా గ్రామాలలో జరుపుకుంటున్న ఈ గాజుల పండుగ సోమవారంతో ముగిసింది. సోమవారం మహిళలు ఒకరికొకరు గాజులు వేసుకొని పండుగ యొక్క ప్రత్యేకతను తెలుపు కున్నారు. తులసీమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కొంతమంది మహిళలు తులసి మాత ముందర కూడా గాజులు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలతోపాటు వృద్ధుల వరకు పాల్గొన్నారు. రంగు రంగుల గాజులు ఒకరికి ఒకరు వేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఏడు క్వింటాళ్లకు మించి పత్తి విక్రయించే అవకాశం

నేరడిగొండ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి):ప్రస్తుతం సీసీఐ ఎకరానికి ఏడు క్వింటాళ్ల వరకు పత్తిని కొనుగోలు చేస్తుందని, రైతుల వద్ద ఏడు క్వింటాళ్లకు మించి పత్తి ఉత్పత్తులు ఉంటే విక్రయించేందుకు అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి కృష్ణవేణి ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమ పట్టా పాస్‌బుక్‌ను సంబంధిత ఏఈఓ వద్ద అందించాలని, పరిశీలన అనంతరం ఏడు క్వింటాళ్లకు మించిన పత్తి విక్రయానికి అనుమతి లభిస్తుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పత్తి సాగులో నష్టాలకు గురికాకుండా ప్రభుత్వ సహకారాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు.

ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- ముథోల్ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావ్ పాటిల్



పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే

భైంసా, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కేంద్రమైన భైంసా పట్టణ పరిధిలోని ఆలయాలన్నింటి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లుగా ముథోల్ మాజీ ఎమ్మెల్యే, నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ బోస్లే నారాయణరావ్ పాటిల్ వెల్లడించారు. సోమవారం భైంసాలోని సుదవాగు శివాలయంలో అభిషేకం, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సుదవాగు శివాలయానికి సరైన రోడ్డు మార్గం లేక భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు గాను రూ.65 లక్షలతో సీసీ రోడ్డు నిర్మింప చేసామని వెల్లడించారు. వీటితో పాటు పట్టణ పరిధిలోని అన్ని ఆలయాలకు అవసరమైన అభివృద్ధి పనులు, భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు,వసతులు కల్పిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావ్ పాటిల్ ఆలయంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్ర, బెజ్జంకి ముత్యం రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మెన్లు సిద్దంవార్ వివేక్, గన్ను నర్సారెడ్డి, కుభీర్ మండల కాంగ్రెస్ ప్రతినిధి పురాంశెట్టి రవి కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. ఆలయాభివృద్ధికి అన్ని విధాలుగా తోడ్పాటునిస్తు న్న మాజీ ఎమ్మెల్యే పాటిల్‌కు సుదవాగు ఆలయ కమిటీ ఘనంగా సన్మానించి జ్ఞాపికను, ప్రసాదాలను అందచేసింది.

ప్రాధాన్యతను అనుసరిస్తూ ప్రగతికి బాటలు

- ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పాటిల్



మాట్లాడుతున్న ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పాటిల్

భైంసా, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): నియోజక వర్గ పరిధిలో ప్రాధాన్యతననుసరిస్తూ సమస్యల పరిష్కారానికి, ప్రగతికి బాటలు వేస్తున్నానని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పాటిల్ వెల్లడించారు. సోమవారం భైంసా మండల పరిధిలోని పలు గ్రామాలవాసులు స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి తమ ప్రాంత సమస్యలను . అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని వినతి పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావ్ మాట్లాడుతూ అభివృద్ధి అనేది ఏక కాలంలో సాధ్యం కాదన్నారు. ఇందులో భాగంగానే ప్రాధాన్యతననుసరిస్తూ చర్యలు చేపడుతున్నాని వెల్లడించారు. రైతుల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా భైంసామండలంలోని వాలేగామ్ గ్రామానికి చెందిన అయ్యప్పస్వామి దీక్షదారులు తమ గ్రామంలో జరిగే మహా పడిపూజ కార్యక్రమానికి హజరు కావాలని ఆహ్వాన పత్రికను అందచేశారు.ఇందులో బీజేవైఎం భైంసా డివిజన్ ప్రతినిధి గంగా ప్రసాద్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులే.. ఉపాధ్యాయులైన వేళా



ముత్నూర్‌లో ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు

ఇంద్రవెల్లి, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): గిరిజన సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాల ముత్నూర్‌లో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం, బాలల దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ బోధనతో అందరినీ ఆకట్టుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్‌గా రాథోడ్ రషిక, వైస్ ప్రిన్సిపాల్ గా నాగమణి, పీఈటీగా సావిత్ర, ఉపాధ్యాయులుగా 40 మంది విద్యార్థులు వ్యవహరించారు. ముందుగా భారత దేశపు మొదటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో వైస్ ప్రిన్సిపాల్ సంగీత మాట్లాడుతూ.. స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తుందన్నారు. ఉపాధ్యాయ వృత్తి విలువలు ఈ కార్యక్రమం ద్వారా బాగా అవగతమవుతాయని తెలిపారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ ఉండదని ఆమె విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థుల ఉపన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విజయ, ఉపాధ్యాయ, అధ్యాపక బృందం భార్గవి, మాధవి, సమత, అరుణ, రజిత ప్రతిభ, సతీష్ , కృష్ణవేణి, గౌతమీ, నాగలక్ష్మి, ఆరాధన, ఛాయా, రాధా, లక్ష్మణ్, ఎంకవ్వ, పీడీ సౌమ్య, పీఈటీ లక్ష్మీ, పూజ, ఎల్లవ్వ, లలిత, సంజీత,కాత్లేలలితా,జ్యోతి,విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల స్థలం కబ్జా..


ఆదిలాబాద్ రూరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి):ఆదిలాబాద్‌రూరల్ మండలంలోని తంతోలికి చెందిన ప్రాథమిక పాఠశాల స్థలం కబ్జాకు గురైందని, దానిని తిరిగి పాఠశాలకు వచ్చేలా చూడాలని తం తోలి గ్రామ యువకులు తహసీల్దార్‌కు, సబ్ కలెక్టర్‌కు వినతి పత్రాలు అందజేసినట్లు తెలి పారు. కానీ కొందరు స్వార్థంతో ఆ భూమిని తమ సొంతానికి ఉపయోగించుకుంటున్నార న్నారు.

నూతన గృహ ప్రవేశాలు

జైనథ్,నవంబర్17 (ఆంధ్రజ్యోతి): సాత్నాల మండలం మేడిగూడ ఆర్ గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మసంతోష్‌రావు. వారితో పాటు అల్పేట్టి నాగన్న, ఎంఏ షకీల్, ఎంఏ ఖయ్యుమ్ స్థానిక గ్రామ కాంగ్రెస్ నాయకులు ఏనుగు రవీందర్‌రెడ్డి, క్యాతంశివప్రసాద్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చిట్యాల భూమన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా కేంద్రంలో కేటీఆర్ పర్యటన

బోథ్/ఆదిలాబాద్‌టౌన్,నవంబరు17 (ఆంధ్ర జ్యోతి):బీఆర్ఎస్ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం ఆదిలాబాద్‌లో పర్యటించనున్నారు. ఉదయం స్థానిక మార్కెట్ యార్డును పరిశీలించి.. రైతుల సమస్యలను తెలుసుకోనున్నారు. అనంతరం సీసీఐమేనేజర్‌ను కలిసి అన్నదాతలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించనున్నారు. స్థానిక పార్టీకార్యాలయంలో మీడియా సమావేశంలో పాల్గొననున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి జోగురామన్న ఒక ప్రకటనలో తెలిపారు. కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.



పాఠకులకు క్విజ్ పోటీ

నిర్మల్ రూరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయ పాఠకులకు క్విజ్ పోటీ నిర్వహించారు. ఏడు గ్రూపులు చేసి ప్రతి గ్రూపులో ఆరుగురు పాఠకులతో క్విజ్ నిర్వహించడం జరిగింది. అందులో గ్రూప్-బి మొదటి బహుమతి, గ్రూప్-ఏ రెండవ బహుమతి పొందడం జరిగింది. క్విజ్‌లో మొత్తం 200ల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, నాందేడపు చిన్ను పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

మహిళల భద్రతే లక్ష్యం

● ఎస్పీ డా. జానకి షర్మిల ఐపీఎస్

సోన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని కడ్తాల్ గ్రామంలో ఏహెచ్‌టీయూ (యాటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్) విసృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళల భద్రత, షీ టీమ్ పనితీరు, పబ్లిక్ ప్రదేశాలలో మహిళల రక్షణ, వేధింపులకు గురైన బాలికలు, మహిళలకు తక్షణ సహాయం, భరోసా సెంటర్ సేవలు, సైబర్ నేరాల గురించి ఆన్‌లైన్ మోసాలు, మొ బైల్‌లో తెలియని లింకులు, ఫ్రాడ్ అకౌంట్లు, డిజిటల్ హరాస్మెంట్, ఆన్‌లైన్ వేధింపులపై జాగ్రత్తలు, వాటికి నిరోధక చర్యలు, ఫిర్యాదు చేసే విధానం గురించి అవగాహన కల్పించారు. అంతేకాకుండా ఈవ్ టీజింగ్ (వేధింపులు) నివారణ, పబ్లిక్ ప్రదేశాల్లో జరిగే వేధింపులను ఎలా గుర్తించాలి. వెంటనే ఎలా స్పందించాలి. డయల్ 100, షీ టీమ్ హెల్ప్ లైన్ నంబర్లను ఎలా వినియోగించుకోవాలనే వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ రవీందర్, సోన్ ఇన్‌స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి, ఎస్సై గోపి, షీ టీమ్ సిబ్బంది పాల్గొని గ్రామంలోని ప్రజలకు అవగాహన అందించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆపరేషన్ సంకల్ప్

▸ ఈజీఎస్‌లో ఉపాధి
▸ బడుగుల బీడు భూములకు మహర్దశ
▸ భూముల అభివృద్ధి పనులతో ఉపాధి
▸ ఇసుక మేటల తొలగింపునకు చర్యలు



బీడు భూముల్లో ఇసుక మేటలు తొలగిస్తున్న ఉపాధి హామీ కూలీలు

నిర్మల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఈజీఎస్ కింద చేపడుతున్న పనులకు ఇక నుంచి పూర్తిస్థాయిలో క్రమబద్ధీకరించేందుకు సంబంధిత శాఖ చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగానే ఆపరేషన్ సంకల్ప్ పేరిట ఇప్పటి మాదిరిగా కాకుండా ఇక నుంచి బీడు భూములను లక్ష్యంగా చేసుకొని పనులు చేపట్టాలని నిర్ణయించారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం అందించిన బీడు భూములను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ఆ భూములను సాగులోకి తీసుకురావాలని యోచిస్తున్నారు. దీనికి అనుగుణంగానే ఆపరేషన్ సంకల్ప్ పేరిట పకడ్బందీ కార్యచరణకు సంబంధించి ఉపాధి హామీ శాఖ మొదలుపెట్టింది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 2300 మందిని బీడు భూములుగా ఉన్న వారిగా గుర్తించారు. అలాగే వీరందరికి దాదాపు వెయ్యి ఎకరాలకు పైగా భూములున్నట్లు గుర్తించారు. ఈ బీడు భూముల సమస్యను అధిగమించేందుకు ఆపరేషన్ సంకల్ప్‌ను సద్వినియోగం చేసుకోవాలని భావిస్తున్నారు. బీడు భూములన్నింటిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే కాకుండా ఇటీవల భారీ వరదల కారణంగా చాలా చోట్ల పంట పొలాల్లో వేసిన ఇసుక మేటలను కూడా తొలగించాలని నిర్ణయించారు. ఒకేసారి ఇటు బీడు భూములను సాగులోకి తీసుకురావడం, అలాగే వందల ఎకరాల్లోని ఇసుక మేటలను తొలగించడం లక్ష్యంగా పెట్టుకొని ఆపరేషన్ సంకల్ప్‌ను అమలు చేయతలపెట్టారు. ఇప్పటికే ఈ పథకం కింద దిలావర్‌పూర్ మండలంలోని కుస్లీ గ్రామంలో ఆపరేషన్ సంకల్ప్‌ను మొదలుపెట్టారు. అక్కడి ఎస్సీ, ఎస్టీల సాగుకు యోగ్యం కాని భూములన్నింటిని అభివృద్ధి చేసేందుకు పనులు మొదలుపెట్టారు. అయితే ఉపాధి హామీ పథకం కింది జాబ్‌కార్డు కలిగి ఉన్న రైతులనే మొదట ఈ పథకం కింద ఎంపిక చేయాలని తలపెట్టారు. ఒక్కో గ్రామంలో ఒక్కో ఎకరానికి పది మంది కూలీలను వినియోగిస్తూ వారికి 150 రోజుల పాటు పని కల్పించాలని నిర్ణయించారు. బహుళ ప్రయోజనం కోసం ఆపరేషన్ సంకల్ప్‌ను అమలు చేస్తున్నారు.

ఇక అడ్డగోలు పనులకు చెక్...

ప్రస్తుతం ఉపాధి హామీ పథకం కింద చెరువులలో చిన్న గుంతలు తవ్వి మట్టిని తీయడం, పెద్దగా అవసరం లేని పనులు చేపట్టడం లాంటి వ్యవహారాలపై అనేక విమర్శలున్నాయి. కేవలం ఉపాధి కల్పించాలన్న లక్ష్యమే తప్పా చేపడుతున్న పనులు చాలా చోట్ల నిరుపయోగంగా మారుతున్నాయన్న ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో నిర్మల్ జిల్లా ఈజీఎస్ పీడీ విజయలక్ష్మి ఆపరేషన్ సంకల్ప్ పేరిట ప్రత్యేక యాక్షన్ ప్లాన్‌ను రూపొందించారు.

నేడు భైంసాకు కేటీఆర్ రాక



మీడియాతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ముథోల్ నియోజక వర్గ సమన్వయ కమిటీ ప్రతినిధి డా. పి.రమాదేవి

▸ గాంధీ గంజ్ ఆవరణలో రైతులతో భేటి
▸ పర్యటన విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పిలుపు

భైంసా, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మంగళవారం భైంసాలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం 1 గంటలకు ఆదిలాబాద్ నుంచి రోడ్డు మార్గం ద్వారా ఇక్కడకు చేరుకోనున్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని గాంధీ గంజ్ అవరణలో రైతులతో బేటి కానున్నారు. అక్కడ దిగుబడుల విక్రయ ప్రక్రియలో రైతాంగం ఎదుర్కొంటున్న కష్టనష్టాలను తెలుసుకోనున్నారు. ప్రభుత్వ రంగ సంస్థల కొనుగోలు కేంద్రాల నిర్వాహణలో అన్నదాతలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చర్చించనున్నారు. ప్రధానంగా పత్తి రైతాంగం దిగుబడుల విక్రయానికి సంబంధించి పడుతున్న పాట్లను తెలుసుకోనున్నారు. ఇందుకు సంబంధించి బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ కమిటీ ప్రతినిధుల బృందం ఏర్పాట్లు చేపట్టింది.

కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మంగళవారం భైంసాలో నిర్వహించనున్న పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ కమిటీ ప్రతినిధులు విలాస్ గాదేవార్, పి.రమాదేవిలు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సంజయ్ గాంధీ మార్కెట్ పరిధిలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న బాధ్యతారాహిత్య వైఖరి విధానాలు, నిర్లక్ష్యపూరిత చర్యల మూలంగానే రైతాంగం అవస్థలు పడుతోందన్నారు. ప్రతికూల పరిస్థితులకు ఎదురొడ్డి ఎన్నో వ్యయ, ప్రయాసాలను ఓర్చి అన్నదాతలు సాగు చేసిన పంటల దిగుబడుల విక్రయ ప్రక్రియలో ఎన్నో సమస్యలు నెలకొన్నాయన్నారు. దిగుబడుల విక్రయాల్లో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో విధిస్తున్న నిబంధనలు, కొర్రీలతో దిగుబడులు విక్రయించుకోలేని పరిస్థితులు నెలకొన్నాయని వెల్లడించారు సంబంధిత సమస్యలను క్షేత్ర స్థాయిలో తెలుసుకొని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరింప చేసే లక్ష్యంతోనే పార్టీ అధినేత కేటీఆర్ భైంసా పర్యటన చేపడుతున్నారని వెల్లడించారు.



భక్తురాలికి తిరిగి బంగారు గొలుసులు అందజేస్తున్న ఆలయ ఉద్యోగి భూషణ్

నిజాయితీ చాటిన ఆలయ ఉద్యోగి

బాసర, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పెద్దపుర, కాకినాడకు చెందిన నాగంపేట భక్తులు బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం, భక్తులు అమ్మవారి నిత్యాన్నదాన సత్రంలో ప్రసాదం స్వీకరిస్తున్న సమయంలో నాగంపేటకు చెందిన భక్తురాలి చిన్నారి అమృతి మెడలో ఉన్న ఆరు గ్రాముల బంగారు గొలుసు పోగొట్టుకుంది. ఈ విషయాన్ని గమనించిన అమ్మవారి దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ భూషణం, హోంగార్డు విజయ్ వెంటనే స్పందించి దొరికిన ఆ బంగారు గొలుసును నిజాయితీతో సదరు భక్తురాలికి తిరిగి అప్పగించారు. పోగొట్టుకున్న బంగారు గొలుసు తిరిగి దొరకడంతో భక్తురాలు హర్షం వ్యక్తం చేస్తూ, సీనియర్ అసిస్టెంట్ భూషణం, హోంగార్డు విజయల నిజాయితీని, అంకితభావాన్ని మనస్ఫూర్తిగా అభినందించారు.

కదిలిలో బోథ్ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



కదిలి పాపహరేశ్వర స్వామికి పూజలు చేస్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

దిలావర్‌పూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ప్రసిద్ధ పురాతన క్షేత్రం శ్రీ కదిలి మాతాన్న పూర్ణేశ్వరి, పాపహరేశ్వర స్వామిని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దంపతులు సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం తెల్లవారు జామున ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. శ్రీ పాపహరేశ్వర స్వామికి అభిషేక పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు, శ్రీ మాతాన్న పూర్ణేశ్వరి దేవికి కుంకుమార్చన పూజలు చేశారు. ధ్వజ స్తంభం వద్ద కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. దేవస్థానం పాలకవర్గం సభ్యులు దత్తు పటేల్, జూనియర్ అసిస్టెంట్ మాధవ్ రావు పటేల్, దేవస్థానం అర్చకులు పంచాక్షరీ, శంకర్, సిద్దు ఎమ్మెల్యే దంపతులను సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.



బోసిపోయిన జిన్నింగ్ మిల్లులు

భైంసా, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : గత పక్షం రోజులుగా పత్తి కొనుగోళ్లతో కళకళలాడిన జిల్లాలోని జిన్నింగ్ మిల్లులు సోమవారం బోసిపోయి కనిపించాయి. సీసీఐ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయమై విధించిన ఎల్-1, ఎల్-2, ఎల్-3 నిబంధనను ఎత్తివేయడంతో పాటు ఇతర డిమాండ్లు నేరవేర్చాలని జిన్నింగ్ మిల్లుల యాజమానులు సోమవారం నుంచి నిరవధిక సమ్మె బాట పట్టాయి. ఈ క్రమంలో జిల్లాలోని జిన్నింగ్ మిల్లులన్నీ మూతపడి కొనుగోళ్ల ప్రక్రియ నిలిచిపోయింది. ఈ కారణంగా జిన్నింగ్ మిల్లులన్నీ కొనుగోళ్లు జరుగక వెలవెలబోయి కనిపించాయి. రైతులు, మిల్లులలో పనిచేసే కార్మికులతో సందడిగా కనిపించే జిన్నింగ్ మిల్లులు చడిచప్పుడు లేకుండా కనిపించాయి. జిల్లాలోని భైంసాలో 11, నిర్మల్‌లో 2, కుభీర్‌లో 2, సారంగపూర్‌లో 1 కలిపి మొత్తం 16 జిన్నింగ్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. వీటిలో భైంసాలో 6, సారంగపూర్, నిర్మల్, కుభీర్‌లలోని ఒక్కో జిన్నింగ్ ఫ్యాక్టరీలో సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పత్తి కొనుగోళ్లు చేపట్టింది. అయితే రాష్ట్ర కాటన్ మిల్లుల అసోసియేషన్ పిలుపు మేరకు జిల్లా కాటన్ మిల్లుల అసోసియేషన్, జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్లు సమ్మెకు దిగాయి. ఈ సందర్భంగా భైంసా జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ అధ్యక్షులు ఓం ప్రకాష్ లడ్డా మాట్లాడుతూ రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు జిన్నింగ్ మిల్లులన్నింటినీ మూసి వేసి సమ్మె చేపట్టినట్లు వెల్లడించారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయంలో విధించిన ఎల్-1, ఎల్-2, ఎల్-3 నిబంధనలను ఎత్తివేసి జిన్నింగ్ ఫ్యాక్టరీలన్నింటినీలోనూ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా కిసాన్ కపాస్ యాప్‌ను తొలగించాలని, క్వింటాల్ పరిమితిని ఎకరాకు 7 క్వింటాళ్ల నుంచి ఇది వరకటి లాగా 12 క్వింటాళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు.



బాధితులను పరామర్శిస్తున్న భూక్యా జాన్సన్ నాయక్

బాధిత కుటుంబానికి పరామర్శ

కడెం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన మాదాసు నగేష్, లక్కవత్తుల రాజు, దానవేణి మల్లేష్ అమ్మ పలు ఆరోగ్య కారణాల వలన ఇంట్లో విశ్రాంతి తీసుకోగా, విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ బాదిత కుటుంబాల ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భూక్యా అమ్మి బాపురావు, లింగాపూర్ మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి రంజిత్, బీఆర్ఎస్ నాయకులు అజ్మీరా శంకర్ నాయక్, ముత్తినేని శివయ్య, కాసుల రాజేశ్వర్, బొంగు చిన్న వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులను పరిరక్షించాలి



నిజాయితీ పెట్టె, స్కూల్ పోస్ట్ బాక్స్ గురించి విద్యార్థులకు వివరిస్తున్న దృశ్యం

సోన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): సమాజంలో ముఖ్య భూమిక పోషించే బాలల హక్కులను ప్రతి ఒక్కరూ పరిరక్షించాలని, వారిలో చక్కటి సంస్కృతి, సంస్కార భావాలను పెంపొందించాలని మండల విద్యాధికారి తోడిశెట్టి పరమేశ్వర్ అన్నారు. బాలల పరిరక్షణ దినోత్సవ సందర్భంగా మండలంలోని కడ్తాల్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన చైతన్య సదస్సులో ఆయన పాల్గొని బాలల హక్కులైన మనుగడ, విద్య, భాగస్వామ్యం, ఆరోగ్యం, సురక్షిత వాతావరణం, భావ వ్యక్తీకరణ, గుర్తింపు వంటి హక్కులను పరిరక్షించే బాధ్యత తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు, సమాజంపై ఎంతో ఉందని ఆయన అన్నారు. ప్రతీ పాఠశాలలో పోస్ట్ బాక్స్, నిజాయితీ పెట్టే, ఇంకా ఫిర్యాదుల పెట్టె వంటి వాటిని విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని, వారు తమపై జరుగుతున్న వివక్ష దాడులను, వేధింపులను గురించి పాఠశాల ఉపాధ్యాయులకు తెలియపరచవచ్చని ఆయన అన్నారు. దీనివల్ల బాలలపై జరుగుతున్న వేధింపులను అరికట్టవచ్చని సూచించారు. బడిలో, బయట బాలలపై జరుగుతున్న దాడులను, వేధింపులను, వివక్షణను నివారించాలంటే వారి తల్లిదండ్రుల్లో చైతన్యం రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ బాబు, ఉపాధ్యాయులు రాధ, మంగమ్మ, పాఠశాల చైర్మన్, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలను పరిశీలించిన ఆర్‌జేడీ



పాఠశాల రికార్డులు పరిశీలిస్తున్న ఆర్‌జేడీ

దిలావర్‌పూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పాఠశాల విద్యాశాఖ వరంగల్ ప్రాతీయ జాయింట్ డైరెక్టర్ కే. సత్యనారాయణ రెడ్డి సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని ప్రతి తరగతి గదిని పరిశీలించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. మధ్యాహ్న భోజన వంటశాలలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులతో మాట్లాడారు. వంట గది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మెనూ ప్రకారంగా భోజనం ఇవ్వాలని ఆదేశించారు. విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ హాజరు, రిజిస్టర్‌లలో హాజరును, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. సమ్మెటివ్ పరీక్ష ఫలితాలను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయడంపై ఇన్‌చార్జి మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సదానందంను అడిగి తెలుసుకున్నారు. ప్రతి తరగతి గదిలో అభ్యసన ఫలితాలు ప్రదర్శించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. దీర్ఘకాలికంగా గైర్హాజరవుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్‌జేడీ వెంట సదానందం, ఉపాధ్యాయులు నాగభూషణం,రామ్మోహన్ రావు, లక్ష్మణరావు, తదితరులు ఉన్నారు.

దేశ ఐక్యతకు ప్రతీక.. సర్దార్ పటేల్

● బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



యూనిటీ మార్చ్‌లో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్ చైన్‌గేట్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన యూనిటీ మార్చ్ కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గోడం నగేష్, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మల్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్ నుంచి వివేకానంద చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన సభలో మాట్లాడుతూ ఉక్కు మనిషి సర్దార్ దేశ ఐక్యతకు ప్రతీక అని కొనియాడారు. స్వా తంత్ర్యం నాటికి విచ్ఛిన్నంగా ఉన్న భారత దేశ సుమారు 560 పైగా సంస్థానాలను ఏకం చేసిన ఘనత సర్దార్ పటేల్‌దన్నారు. గత పాల కులు ఎందరో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుల చరిత్రను బయ టికి రాకుండా కప్పిపుచ్చారన్నారు. నిజాం రజాకార్ల అరాచక పాలన నుంచి విముక్తి కలిగించి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్యాన్ని అందించిన వల్లబ్‌భాయ్ పటేల్ చరిత్రను నేటి సమాజం ఎప్పటికీ గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్, మాజీ ఉమ్మడి నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షుడు వి.సత్యనారాయణ గౌడ్, నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మె రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు సత్యం చంద్రకాంత్, చిన్నారెడ్డి, విలాస్, ఆర్డీవో రత్న కళ్యాణితో పాటు జిల్లా బీజేపీ నాయకులు, పట్టణ అధ్యక్షుడు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, బీజేపీ పట్టణ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అర్లీ(కే)లో శిరీష కృషి అభినందనీయం

నర్సాపూర్(జి), నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అర్లీ(కే) గ్రామ పంచాయతీ కార్యదర్శి శిరీష ఆధ్వర్యంలో గ్రామంలో సమగ్ర పారిశుధ్య పనులు నిర్వహించారు. డ్రైనేజీలలో పూడికతీత పనులు, వీధులు, కూడళ్లలో పేరుకుపోయిన చెత్త తొలగింపు వంటి పనులు పూర్తి చేశారు. ఈ సందర్భంగా శిరీష గ్రామస్థులకు కీలక సూచన చేశారు. చెత్తను గ్రామ పంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు మాత్రమే వేయాలని, వాటిని డ్రైనేజీలలో పారెయొద్దని ఆమె కోరారు. కార్యదర్శి స్వయంగా పనులను పర్యవేక్షించడం, ప్రజా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ చర్యల వల్ల సీజనల్ వ్యాధులు తగ్గుతాయని పంచాయతీ వర్గాలు తెలిపారు.

రోడ్డు భద్రతపై అవగాహన

బాసర, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా సోమవారం బాసరలో స్థానిక పోలీసులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై శ్రీనివాస్ పర్యావేక్షణలో జరిగిన ఈ రోడ్డు భద్రతా కార్యక్రమం అవగాహన సదస్సులో ప్రజలకు ట్రాఫిక్ నియమాలు గురించి పూర్తి వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ వేగంగా డ్రైవింగ్ చేయడం, మద్యం సేవించి వాహనం నడపడం, అలాగే హెల్మెట్ , సీటు బెల్టు ధరించక పోవడం వంటి ప్రమాదకరమైన పద్ధతుల వల్ల కలిగే తీవ్ర నష్టాలను, అనార్థాలను సవివరంగా ప్రజలకు వివరించారు.

కార్తీక సోమవారం 'కదిలి'వచ్చిన భక్తజనం



పాపహరేశ్వ స్వామికి హారతి ఇస్తున్న భక్తులు

దిలావర్‌పూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసం చివరి సోమవారం కదిలి పాపహరేశ్వర స్వామి దర్శనానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. గోముఖి గుండంలో పవిత్ర కార్తీక స్నానాలు ఆచరించిన భక్తులు పాపహరేశ్వర స్వామిని దర్శించుకుని అభిషేక పూజలు చేశారు. శ్రీ మాతాన్నపూర్ణేశ్వరి దేవికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. స్వామివారి ధ్వజ స్తంభం వద్ద కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు సారంగాపూర్ మండలానికి చెందిన స్వామివారి భక్తులు అన్నప్రసాద వితరణ చేశారు.

దర్శించుకున్న ప్రసన్న హరికృష్ణ

పట్టభద్రుతుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చెందిన డాక్టర్ ప్రసన్న హరికృష్ణ, అధ్యాపక సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాదవ్ బలరాంలు సోమవారం శ్రీ కదిలి పాపహరేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం ప్రాశస్త్యాన్ని ఆలయ అర్చకులు శంకర్ వారికి వివరించారు.